## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 4 జులై 2025 పేజీలు : 5 వేల : 2.00


## తీవ్ర జ్వరంతో కేసీఆర్ ఆసుపత్రిలో కేసీఆర్



తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గురువారం తీవ్ర అనారోగ్యం పాలైన సంగతి తెలిసిందే. ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి ఆసుపత్రి వైద్యుల బృందం హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. తీవ్ర జ్వరంతో కేసీఆర్ ఆసుపత్రిలో చేరారని, వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయనకు షుగర్ లెవెల్స్ అధికంగా పెరిగినట్టు తేలిందన్నారు. అలాగే సోడియం లెవెల్స్ కూడా భారీగా పడిపోయాయని పేర్కొన్నారు. మిగిలిన అన్ని టెస్టులు నార్మల్ గానే వచ్చాయని, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపిన వైద్యులు.. క్లోజ్ అబ్జర్వేషన్ లో ఉంచి, చికిత్స అందిస్తున్నట్టు పేర్కొన్నారు. కాగా కేసీఆర్ ఆరోగ్యంపై సీఎం రేవంత్ రెడ్డి కాసేపటి క్రితమే ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మరోవైపు కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## విపత్తు సమయం లో ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలి




**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

కరీంనగర్ ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, దుర్ఘటన సమయంలో ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవిన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని 120 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్. సి. సి వాలంటీర్లకు 12 రోజులపాటు ఇవ్వనున్న ఆపదమిత్ర శిక్షణను గురువారం బీసీ స్టడీ సర్కిల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదం జరిగే అవకాశాలను ముందుగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రమాదాలు ఎదుర్కొనేందుకు మొదటిదఫాలో గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. రెండవ దఫాలో డిగ్రీ కళాశాల స్థాయి, ఎన్. సి. సి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఆపదమిత్ర శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ, సైబర్ తదితర అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు,అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను ఇవ్వనున్నామని అన్నారు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముందుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.

## సనత్ నగర్లో అగ్ని ప్రమాదం




హైదరాబాద్ లోని సనత్ నగర్లో అగ్ని ప్రమాదం జరిగింది. రాజరాజేశ్వరి నగర్ లో ఓ ఇంట్లో ఫ్రిడ్జ్ ఒక్కసారిగా పేలడంతో ఇల్లు దగ్ధం అయ్యింది. అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. హైడ్రా, డీఆర్ఎఫ్ సిబ్బంది వచ్చే లోపే ఇంట్లో వస్తువులన్నీ పూర్తిగా దగ్ధం అయ్యాయి. అసలేం జరిగిందంటే.. సత్యనారాయణకు చెందిన ఇంట్లో జూలై 3న ఉదయం ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇల్లంతా వ్యాపించాయి. ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా కాలిపోయింది. అయితే సమయానికి ఇంట్లో ఎవరూ లేరు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన ఫైర్ సిబ్బంది, హైడ్రా మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫ్రిడ్జ్ పేలడానికి షార్ట్ సర్క్యూట్ కారణమా? లేదా గ్యాస్ లీకేజీ ఏమైనా జరిగిందా అని పరిశీలిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రూ. 50 వేల ఆర్థిక సాయం చేశారు.

## మృతుడి కుటుంబనికి డోకురి

## ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహాయం



**జులై 3 మన వార్తా ప్రతినిధి.** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కల్వకోలు లక్ష్మయ్య అనారోగ్యంతో రాత్రి చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు 3000 ఆర్థిక సాహయం అందించారు. లి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు టి కృష్ణయ్య గౌడ్, ఎల్ మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, నీరడి స్వామి, మిడత రమేష్, చీపురి గోపాల్, కల్వకోల్ మల్లేష్, కల్వకోలు శ్రీశైలం, కల్వకోలు ఆంజనేయులు, గ్రామస్తులు కృష్ణయ్య ,శంకరయ్య, అంజయ్య, , వేణు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రమేష్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి



**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు...**

**ములుగు జూలై 3 మనవార్త**

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నిజమైన అర్హులైన పేదలకు ఇవ్వాలని సోషల్ మీడియాలో ప్రశ్నించిన గోవింద రావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేష్ ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు సమాచారం అందించి వారి ద్వారా అతనిని బెదిరించి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న తర్వాత తదుపరి మా నాయకుడు వచ్చాక నీసంగతి చెప్తామని బెదిరించడంతో మనస్థాపనికి,భయానికి గురి అయిన చుక్కా రమేష్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కున్నడని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విలేకరుల సమావేశంలో అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అ ధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చల్వాయిలో మృతుని కుటుంబాన్ని పరా మర్శించారు. ఇప్పటికైనా ప్రశ్నిస్తున్న వారిపై ఇలా భౌతికదాడులు వారిని బెదిరించి మానసికంగా ఇబ్బంది పెట్టి చంపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయ కులపై జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ కటిన మైన చర్యలు తీసు కోవాలని దీనికి పూర్తి బాధ్యత జిల్లా మంత్రి సీతక్క బాధ్యత వహిస్తూ పార్టీ నాయకులను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# మట్కా జూదం నిర్వహించినా రాసినా కఠిన చర్యలు తప్పవు



**-ఎన్ఐ కె వినయ్ కుమార్ హెచ్చరిక..**

**జహీరాబాద్, జులై 3 (మన వార్త):** మట్కా జూదం నిర్వహించినా, రాసినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ హెచ్చరించారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం శాంతినగర్, రాంనగర్ లతో పాటు పలు కాలనీల్లో మట్కా జూదం నిర్వహణ జరుగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ ద్వారా మట్కా రాస్తూ, పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకుని, పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరిపామన్నారు. విచారణలో మొహమ్మద్ సమీయొద్దిన్, బొమ్మేళ రాములు, గుర్రం శ్రీనివాస్, యండి ఖాజా పాషా అలియాస్ అడ్డు మట్కా రాస్తూ దొరికారన్నారు. వీరితో పాటు మట్కా నిర్వాహకులు యండి ఆమెర్, మానికప్ప శ్రీకర్, యండి రఫిఖ్, బోయిని నర్సింలు, మర్రి శివశంకర్, చాంద్ పాషా లపై సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. జూదారుల వద్ద నుండి 5 మొబైల్ ఫోన్ లు, 9 వేల 7 వందల రూపాయలు జప్తు చేసి, జూదరులను స్థానిక తహసీల్దారు ముందు హాజరుపరిచినట్లు వివరించారు.

# కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన సభను విజయవంతం చేయాలి



**-జై బాపూ జై భీమ్ జై నమ్మిదాన్ నార్సింగ్ మండల ఇన్చార్జ్ రాజా గౌడ్..**

**నార్సింగి జూలై 3 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** నేడు హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నార్సింగి మండల కేంద్రంలో కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల ఇంచార్జ్ రాజా గౌడ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే హాజరు కావడం జరుగుతుందని సభను విజయవంతం చేసేందుకు మండల, గ్రామ, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళా సంఘాలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు సుధాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్రెడ్డి, టెలికం బోర్డు మాజీ సభ్యుడు రాజేష్, మైనార్టీ నాయకులు షఫీ, జహీర్,బాచి స్వామి, కృష్ణ గౌడ్, ఆటోజానీ, మోతిలాల్, మైసయ్య, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సిఐ శివలింగం చొరవతో తండ్రిని చేరిన పిల్లాడు



**జహీరాబాద్, జులై 3 (మన వార్త):** తప్పి పోయిన ఓ 5 సంవత్సరముల చిన్న పిల్లాడు జహీరాబాద్ పట్టణ సిఐ శివలింగం చొరవతో తండ్రి చెంతకు చేరాడు. గురువారం 5 సంవత్సరముల ఓ చిన్న పిల్లాడు మునిపల్లి మండలం కంకోల్ వైపు నుండి కోహిర్ మండలం చింతల్ ఘాట్ కూడలి వైపు నడుచుకుంటూ వస్తున్నట్లు జహీరాబాద్ పట్టణ సిఐ శివలింగం కు సమాచారం అందింది. సిఐ వెంటనే పిల్లాడి తల్లి పేరు లక్ష్మి, తండ్రి పేరు వెంకటేష్, నివాసం జహీరాబాద్ అని వివరాలు తెలుసుకుని వాట్సాప్ గ్రూపులో షేర్ చేశారు. ఆ విధంగా పిల్లాడు ఉన్న ప్రాంతం విషయం బంధువులకు, కుటుంబ సభ్యులకు, తల్లి తండ్రులకు తెలిసింది. తప్పిపోయిన పిల్లాడి (అర్జున్) ని అతడి పెద్ద నాన్న టేకుమాట్ల రమేష్ హెూలియ దాసరి సామాజికవర్గం రాంనగర్, జహీరాబాద్ కు అప్పగించారు.

## దాబా హెూటల్లు, రెస్టారెంట్ నిర్వాహకులతో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ప్రత్యేక సమావేశం




**-సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి...**

**-మద్యం సిట్టింగులకు అనుమతి లేదు...**

**-బాల కార్మికులతో పని చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు...**

**తూప్రాన్ జులై 3 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల హెూటల్లు, రెస్టారెంట్లు, దాబా హెూటళ్ల నిర్వాహకులతో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ గురువారం తూప్రాన్ లోని లింగారెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల కార్మికుల విముక్తి, సీసీ కెమెరాల ఏర్పాటు, దాబాలలో మద్యం సెట్టింగులు , సమయపాలన వంటి అంశాలపై సంబంధిత యజమానులకు డిఎస్పి అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు దాబా హెూటళ్ళు నడిపించాలని, ఎట్టి పరిస్థితుల్లో 12 గంటలకు అన్ని హెూటళ్ళు మూసేయాలని ఆదేశించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం కానీ, దాబాలలో మద్యం సెట్టింగులు నిర్వహించి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే క్రిమినల్ కేసుల నమోదు తో పాటు దాబాలను సీజ్ చేస్తామని డిఎస్పీ హెచ్చరించారు. మద్యం సెట్టింగులకు అనుమతి లేదని దాబాల ముందు భాగంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి ధాబా నిర్వాహకులు సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. సమావేశంలో తూప్రాన్ సీఐ రంగకృష్ణ, రామయంపేట సిఐ వెంకటరాజ గౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, స్థానిక ఎస్సై శివానందం, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, ఐడి పార్టీ సిబ్బంది , హెూటల్ నిర్వాకులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయండిసింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జేఏసీ నాయకుల పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 3 (మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జులై 9వ తేదీన జరగనున్న దేశవ్యాపిత ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పోరేట్ హెడ్ ఆఫీస్ ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ ల ను జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఏఐటియుసీ నుండి యర్రగాని కృష్ణయ్య,కె డబ్ల్యూ కిష్టాఫర్, ఐ ఎన్ టి యు సి నుండి పితాంబరం,ఆల్బర్ట్ సిఐటియు నుండి భూక్య రమేష్, టి యు సి ఐ నుండి పి సతీష్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అత్యంత దుర్మార్గంగా రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించేస్తుందని విమర్శించారు. పోరాడే హక్కును,సమ్మె చేసే హక్కును,వేతనాల కోసం బేరసారాలడే హక్కులను లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు పెట్టబడుదారులకు దోచిపెట్టడానికి,సింగరేణి బొగ్గు బావులను బడా పెట్టుబడుదారులకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. పనిగంటలను పెంచి శ్రమదోపిడికి పాల్పడే ప్రయత్నాలు ను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి, ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవడానికి జులై 9వ తేదీన జరగనున్న సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్ రాము,టి నాగయ్య ఎం చంద్రశేఖర్ ఐఎన్టీయూసీ నాయకులు సైమన్, శ్రీను మరియు టీజీబిజికేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నివారణ మరియు చట్టబద్ధమైన సమ్మతి కోసం మెకానిక్ షాపు యజమానులకు సూచనలు




**జైనూర్ జూలై 3 (మన వార్త) ప్రతినిధి:**

కొన్ని మెకానిక్ దుకాణాలు మరమ్మతు కోసం తీసుకువచ్చిన వాహనాల రికార్డులను సరైన విధంగా నిర్వహించడం లేదని, దీనివల్ల దొంగిలించబడిన వాహనాలను పారవేయడం లేదా దాచడం కోసం సామాజిక వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఈ పోలీస్ స్టేషన్ దృష్టికి వచ్చింది. అటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి మరియు ప్రజా భద్రత మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి, ఈ క్రింది సూచనలను ఇందుమూలంగా జారీ చేయడమైనది, వీటిని ఖచ్చితంగా పాటించాలి రిజిస్టర్ నిర్వహించండి:ప్రతి దుకాణ యజమాని మరమ్మతు కోసం దుకాణానికి తీసుకువచ్చిన అన్ని ద్విచక్ర వాహనాలకు సంబంధించిన రిజిస్టర్‌ను నిర్వహించాలి. రిజిస్టర్‌లో ఈ క్రింది వివరాలు స్పష్టంగా పేర్కొనబడాలి:రసీదు తేదీ మరియు సమయం వాహనం నంబర్ మరియు మోడల్ వాహన యజమాని పేరు, చిరునామా మరియు ఫోన్ నంబర్ చేపట్టిన మరమ్మత్తు/సేవ స్వభావం. డెలివరీ తేదీ మరియు సేకరణ సమయంలో యజమాని సంతకంక్లెయిమ్ చేయని వాహనాలను పార్కింగ్ చేయకూడదు: దుకాణం వెలుపల ఏ వాహనాన్ని ఎవరూ లేకుండా పార్క్ చేయడానికి అనుమతించవద్దు. క్లెయిమ్ చేయని వాహనాలను ఎక్కువసేపు ఉంచకూడదు మరియు అలాంటి కేసులను వెంటనే స్థానిక పోలీసులకు నివేదించాలి. కెమెరాలను అమర్చండి: అన్ని దుకాణాలు 24 గంటల నిఘా ఉండేలా ప్రాంగణంలో మరియు వెలుపల %జజుఎ% కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించబడింది. ఇది చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అడ్డుకట్టగా పనిచేస్తుంది మరియు అవసరమైతే దర్యాప్తులో కూడా సహాయపడుతుంది. కార్మికుల వివరాలను నిర్వహించండి: మీ దుకాణంలో పనిచేస్తున్న అన్ని కార్మికుల పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నంబర్, ఆధార్ లేదా ప్రూఫ్ కాపీ మరియు ఫోటోగ్రాఫ్‌తో సహా సరైన రికార్డును ఉంచండి. ఈ రికార్డులను క్రమం తప్పకుండా నవీకరించండి. గుర్తు తెలియని/దొంగిలించబడిన వాహనాలకు మరమ్మతులు చేయకూడదు: అనుమానాస్పదంగా, రిజిస్టర్ చేయబడని లేదా సరైన యాజమాన్య పత్రాలు లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు తీసుకువచ్చిన వించ్‌ను మరమ్మతు కోసం అంగీకరించకుండా ఉండండి. అలాంటి ఏదైనా వాహనం లేదా వ్యక్తిని గమనించినట్లయితే, వెంటనే జైనూర్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయండి. పైన పేర్కొన్న సూచనలను పాటించకపోతే తగిన చట్ట నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. శాంతిభద్రతలను కాపాడటంలో మరియు నేర కార్యకలాపాల కోసం వాహన మరమ్మతు దుకాణాలను దుర్వినియోగం చేయకుండా నిరోధించడంలో మీ సహకారం కోరబడుతుంది. ఏదైనా సహాయం కోసం లేదా అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి, జైనూర్ పోలీస్ స్టేషన్‌ను 8712670587 నంబర్‌లో సంప్రదించండి.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



**-తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్...**

**చేగుంట జూలై 3(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంటమండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడి ని నియమించాలని, నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగెళ్లపల్లి కృష్ణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షురాలు రేఖ,మండల ఉపాధ్యక్షులు మధునాల శ్రీనివాస్,సంగీత, అమరేశ్వరి, మండల కమిటీ సభ్యులు,రాధా, సరస్వతి, సునీత, మంజులత, సంధ్యారాణి, వీణ, సలీం, బంగారయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా రైతులకు సరిపడా ఎరువులు నిల్వ ఉన్నాయి



**-జిల్లా వ్యవసాయ అధికారి విన్సన్ వినయ్ కుమార్...**

**చిన్న శంకరంపేట జులై 3 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా వ్యాప్తంగా నాలుగువేల మెట్రిక్ టన్నుల యూరియా, 4000 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని, రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎరువుల కోసం ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ తెలిపారు, చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి గ్రామంలోని పలు ఎరువులు విత్తనాలు దుకాణాలను ఆయన తనిఖీ చేశారు దుకాణాలలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు, రైతులకు ఎరువులు విక్రయించే సమయంలో తప్పనిసరి ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ తీసుకోవాలని దుకాణదారులకు సూచించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎరువుల కోసం రైతులు ఎలాంటి ఆందోళనలో చదవద్దని ఆయన రైతులకు తెలిపారు, ఎరువులు కొనే సమయంలో తప్పనిసరి ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకువచ్చి కొనుగోలు చేయాలని ఆయన రైతులకు సూచించారు, జిల్లావ్యాప్తంగా నాలుగువేల టన్నుల యూరియా 4 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన రైతులకు తెలిపారు, ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరి బిల్లులు తీసుకోవాలని నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ తో పాటు మండల వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్, ఏవో టెక్నికల్ వందన, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ క్రీడలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



**పెబ్బేరు.జూలై03(మన వార్త ప్రతినిధి)**

బుదవారం గోపాల్ పేటలో వనపర్తి ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి అండర్ 15 బాలికల ఫుట్ బాల్ క్రీడా విభాగంలో పెబ్బేరు మోడల్ స్కూల్ చెందినటువంటి రాజేశ్వరి, మోక్ష ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు మంచిర్యాల జిల్లాలో జరగబోయేటువంటి రాష్ట్రస్థాయి పుట్ బాల్ క్రీడలకు వనపర్తి జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించబోతున్నారు.ధర్మ తేజ ఇటీవల నిజామాబాద్ జిల్లాలో జరిగిన బాలుర విభాగంలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారు.వీరిని ప్రిన్సిపల్ తూర్పింటి నరేశ్ కుమార్,ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్,అధ్యాపకులు బుచ్చయ్య,మంగమ్మ,హేమలత,సాహిత్య,హఫీజ్ మరియు అధ్యాపక బృందం వీరిని అభినందించారు.

## గ్రామ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**రామాయంపేట జూలై 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా రామాయంపేట మండల కాట్రియాల తాండ పరిధిలోని గ్రామఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యం లో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, జ్వరం.పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎన్ఎం అనిత.మాట్లా డుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రా మంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా తాండా ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వ వాంచామన్నారు. ఇంటి పరిసరప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి రోగాలు దరిచేర వన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్వప్న. ఆశ వర్కర్ సరళరాణి. చంద్రకళ. లక్ష్మి. రాధిక. లష్మినర్సవ్వ. సుశీల. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల విందుగా బుద్ధుడి నాటక ప్రదర్శన

... సందేశం..



**జహీరాబాద్, జులై 3 (మన వార్త):**

అభ్యుదయ అకాడమీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన బుద్ధుడితో నా ప్రయాణం అనే పౌరాణిక నాటక ప్రదర్శన సుదీర్ఘంగా మూడు గంటల పాటు కొనసాగి ప్రేక్షకులతో ఔరా అనిపించుకుంది. సిద్ధార్థుడు పుట్టుక మొదలుకొని, శాఖ్య రాజ్యంలో నది నీటి సమస్యతో తలెత్తిన వివాదం సిద్ధార్థుడు రాజ్యాన్ని వదలి వెళ్లిన తీరును కనులకు కట్టినట్లు చూపించారు. అనంతరం సిద్ధార్థుడు మానవ దుఃఖ విముక్తికి ప్రపంచాన్ని పర్యటించి అపూర్వ జ్ఞానంతో బుద్ధుడిగా రూపాంతం చెంది, బౌద్ధ ధర్మ ప్రచారానికి పర్యటిస్తూ, ఎంతో మంది బ్రాహ్మణ మహా మణులను, రాజులను, బడుగు బలహీన వర్గాల ప్రజలను బౌద్ధ ధర్మం వైపు నడిపింప జేసిన తీరును ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాటిక ప్రదర్శనను తిలకించిన అతిథులు మాట్లాడుతూ ప్రపంచ శాంతికి బౌద్ధ మార్గమే ఏకైక మార్గం అన్నారు. సర్వ మతాలు దేవుడు అనే మూలాన్ని చూపించి మనిషిని బానిసగా చేశాయని, కానీ బౌద్ధం మాత్రం మనిషి ఉన్నతికి మనిషే మూలం అని చెప్పి, మనిషిని జ్ఞాన వంతుడిగా తీర్చి దిద్ధిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ కళాకారుల చైర్మన్ కేకే రాజ, రాష్ట్ర వాణిజ్య పన్నుల అసిస్టెంట్ కమిషనర్ బి శ్యామ్, ఎస్ఎస్డి రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ బౌద్ధ, ప్రధాన కార్యదర్శి బాలరాజు, జిల్లా అధ్యక్షులు కె రవికుమార్, జనార్ధన్, బిఎస్ఐ నాయకులు టి సుభాష్, బి నర్సింలు, జి రాజ్ కుమార్, సువర్ణ టీచర్, దళిత సంఘాల నాయకులు, ఆయా గ్రామాల నుండి మహిళలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గురుకులంలో మళ్లీ పాము కాటు కలకలం



**జగిత్యాల, జులై 3 (మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటు కలకలం సృష్టిస్తుంది. తాజాగా ఓ విద్యార్థి కాలుకు రెండు కాట్లు ఉండడం అక్కడ ఉన్న విద్యార్థులందరినీ ఆందోళనకు గురిచేసింది. బుధవారం రోజు రాత్రి భోజన సమయంలో చేతులు కడుక్కోవడానికి వెళ్లిన 8 వ తరగతి విద్యార్థి నవనీత్ ను విష పురుగు కాటు వేసింది. కాలు నుండి రక్తం రాగానే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వగా కోరుట్ల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తన కాలుకు రెండు కాట్లు ఉండడంతో పాము కాటు వేసిందా లేదా ఏదైనా విష పురుగు అనేది స్పష్టత రాలేదు. చేతులు కడుక్కునే సమయంలో ఏదో కుట్టినట్టు అనిపించింది అని మాత్రమే స్పష్టత తెలిపిన చిన్నారి నవనీత్ విషయంలో డాక్టర్ జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకొని మాత్రమే పాముకాటుగా అనుమానం వ్యక్తం చేస్తూ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది కూడా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురై కోల్పోవడం జరిగింది. ఈ తాజా ఘటనతో విద్యార్థులే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఆందోళన చెందుతున్నారు.

## గల్ఫ్ కార్మికుడి భార్య కు మెరుగ్గైన చికిత్స అందించాలని కోరిన ఎమ్మెల్సీ రమణ



**జగిత్యాల ,జులై 3 ( మన వార్తా ప్రతినిధి సాకేత)**

జగిత్యాల పట్టణానికి చెందిన పులి నిర్మల కు బ్రెయిన్ స్టోక్,పక్షవాతంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో గురువారం అడ్మిట్ కాగా తన భర్త పులి పరశురామ్ దుబాయిలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. కానీ తన భార్య ఈ రోజు అకస్మాత్తుగా అనారోగ్యంతో ఆస్పత్రిలో జాయిన్ అయిందని తెలుసుకొని వెంటనే దుబాయ్ నుండి వాట్సప్ ద్వారా ఎమ్మెల్సీ ఎల్ రమణ దృష్టికి తీసుకు వెళ్లగా ఎమ్మెల్సీ వెంటనే స్పందించి స్థానిక ఆసుపత్రి డాక్టర్ తో వెంటనే ఫోన్ లో మాట్లాడి పేషెంట్ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## పాశ మైలారం సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు ఘటనలో గాయపడిన వారికి చేయూతగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన



**-కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్ల శేఖర్ రెడ్డి...**

**శేరిలింగంపల్లి,జూలై 03,(వాన వార్త ప్రతినిధి)**

ఇటీవల పాశ మైలారం లోని సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు ఘటన లో తీవ్రంగా గాయపడి హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మదినగూడా లో గల ప్రణం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, ప్రణం ఆసుపత్రి వైద్యులనుహొఅడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్ల శేఖర్ రెడ్డి,ఈ సందర్భంగా కాట్ల శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ పాశ మైలారం సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు,ఘటనహొదురదృష్టకరమని, తీవ్ర విచారం వ్యక్తం చేస్తు తనన్నుహొ తీవ్రంగా కలిచివేసింది అని కాట్ల శేఖర్ రెడ్డి, తెలిపారు,ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని,ఆశాభావం వ్యక్తం చేస్తూ,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరగాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సంఘటన అత్యంత దురదృష్టకరమని, దీనిపై ఆరోగ్య శాఖ పర్యవేక్షించాలని కాట్ల శేఖర్ రెడ్డి,కోరుతూ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు చేయూతగా నిలిచి ఆర్థిక సహాయాన్ని,అందించారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్ల శేఖర్ రెడ్డి.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం సైనిక గ్రూప్



**కుత్బుల్లాపూర్, జులై 3, (మన వార్త ప్రతినిధి రాజు)**

సైనిక గ్రూప్ సూరారం పోలీస్ స్టేషన్ %జ×% భరత్ కుమార్ చేతుల మీదుగా సైనిక గ్రూప్ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన జనగామ జిల్లా ఇంచార్జ్ పండు. నవపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంజాయి, మత్తు పదార్థాల పైన బెట్టింగ్ యాప్స్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి, ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలి మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సహించదు అని బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలి మన భారతదేశంలో ఉన్న ప్రతి స్త్రీకి మనం ఒక అండదండై అయి ఉండాలి స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో దేవతలు అక్కడ సంచరి మన భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఆడబిడ్డ కు మనం ధైర్యంగా ఉండాలి మనమంతా కలిసి భారతదేశం ను డ్రగ్స్ లేని సమాజంగా నిర్మిద్దాం మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే మీ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వండి లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 122 కాల్ చేసి సమాచారాన్ని తెలపండి. అలాగే మిలటరీ, డిఫెన్స్ జాబ్స్ కి ,తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా మా సైనిక గ్రూప్ అండగా ఉంటుంది ఇప్పటిదాకా సైనిక గ్రూపులో రెండో తెలుగు రాష్ట్రాల నుంచి 8,000 మందికి పైగా కోచింగ్ తీసుకోవడం జరుగుతుంది అలాగే ఇప్పటిదాకా 175 మందికి పైగా ఉద్యోగం సాధించారు . 10 అయిపోగానే ఎవరు కూడా చెడు దారుల వెళ్ళకూడదు డిఫెన్స్ పట్ల వెళ్లాలి అని మీకు ఆసక్తి ఉంటే ప్రతి ఒక్క విద్యార్థికి కూడా మేం సపోర్ట్ చేస్తాం అలాగే 60 రోజులకు ఒకసారి 30 మంది విద్యార్థులకి ఉచితంగా ఫిజికల్ కోచింగ్ అండ్ హాస్టల్ భోజన వసతి కూడా కల్పిస్తాం అని జనగామ జిల్లా ఇన్చార్జ్ పండు తెలియజేయడం జరిగింది. కావున ప్రతి ఒక్క అభ్యర్థి కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి ఎవరు కూడా మీ సమయాన్ని వృధా చేసుకోకండి . ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ వ్యవస్థాపకులు లోకేష్, శివకుమార్, ప్రసాద్, సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ అలిగే నర్సింగ్, సైనిక గ్రూప్ టీమ్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల జన సమీకరణ

## సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 3,(మన వార్త ప్రతినిధి రాజు)**

సిటి ప్యాలస్, హెచ్ ఏ ఎల్ కాలనీ, గాజులరామారంలో జరిగిన జన సమీకరణ సమావేశంలో లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి,నియోజకవర్గం ఇంచార్జ్, గ్రంధాలయ చైర్మన్, పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళన సభను విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ సంఘం నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సిబ్బంది



**జగిత్యాల ,జులై 3(మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కరీంనగర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ,డైరెక్టర్ ముక్క భాస్కర్, శ్రీనివాస్, మేనేజర్ ఎలుక సుధాకర్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సిబ్బందితోపాటు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడండి ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించండి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా జూలై3 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ భూములు ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలి అంటూ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలిశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో ఆయన కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసి,అనేక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ భూముల రక్షణ,వివిధ వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా భూముల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్న ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.ప్రభుత్వ భూములు కబ్జా కోరల చెర నుంచి కాపాడి,అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు,లైబ్రరీలు,నవోదయ స్కూల్లు,డిగ్రీ కాలేజీలు,సబ్ స్టేషన్ల కోసంకేటాయించాలన్నారు.యు.ఎల్.సి ల్యాండ్స్ సమస్యలను పరిష్కరించాలని,భూధాన్ భూములు ప్రజలకు అవసరమైన స్థలాలుగా మలచాలని (స్టేడియం, ఆట స్థలాలు),అల్వాల్ జొన్నబండలో సర్వే నంబర్ 22, 23లో రాక్ ల్యాండ్ ఎవెన్యూ పేరుతో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపాలని,మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో జరుగుతున్న ఆక్రమణలు తక్షణమే నిలిపేయాలని,15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి చేయవలసిన ప్రాంతాల్లో ఇప్పటికీ భూములు కేటాయించలేదని,సర్వే నంబర్ 844 లోని దాదాపు 55 ఎకరాల ప్రభుత్వ స్థలం ఆక్రమితమవుతోందని,అక్కడ నవోదయ స్కూల్ లేదా సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని,ఏడి సర్వే జరిపించాలని సూచించారు.ఇప్పటికీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మంజూరు కాలేదని, ముస్లిం, క్రిస్టియన్ సమాజాలకు సైతం స్మశానవాటికల కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలన్నారు.మౌలాలి ప్రాంతంలోని వక్ఫ్ భూముల్లో రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలన్నారు.సర్వే నంబర్ 223 అంతయ్య కాలనీలో కమ్యూనిటీ హాల్, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలన్నారు.అల్వాల్ లో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని, కౌకూర్తెట్లాకుంట చెరువు (సర్వే 27)ను పరిరక్షించాలని పేర్కొన్నారు. మచ్చ బొల్లారం సర్వే 91లో శ్రీ బాలాజీ రాధాకృష్ణ దేవాలయం స్థలంలో కళ్యాణ మండపం నిర్మించాలని, అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఈ వినతులను జిల్లా కలెక్టర్ కి సమర్పించిన సందర్భంగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి,అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం కోసం తనవంతు బాధ్యతగా పరిశీలించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత,రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్,డోలి రమేష్ తదితర బిఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీ ప్రతినిధులు, మహిళలు, కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం




**-ఉద్యాన వన శాఖ అధికారి సునీత...**

**జహీరాబాద్, జులై 3 (మన వార్త):** ఆయిల్ పామ్ సాగు చేయాలనుకునే రైతులకు 90 శాతం రాయితీ మొక్కలతో పాటు, 80 నుండి 100 శాతం వరకు డ్రిప్పు ఏర్పాటుకు రాయితీ ఇస్తూ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఉద్యాన వన శాఖ, పట్టు పరిశ్రమ అధికారి సునీత అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం, పిచేర్యాగడి గ్రామం రైతు వేదికలో సునీత రైతులకు పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. అల్లం పంట సాగుతో పాటు ఉద్యాన పంటల మీద, ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వివరించారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుందని, ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు ఆర్జించ వచ్చున్నారు. కోహిర్ మండల్ లోనే ఆయిల్ పామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. పలువురు సీనియర్ సైంటిస్టులు మాట్లాడుతూ, కోహిర్ ప్రాంత భూమి అల్లం, ఆలుగడ్డ, జామ సాగులో ప్రసిద్ధి చెందిందని సూచించారు. కార్యక్రమంలో డిహెచ్ఎస్ఓ సోమేశ్వర్ రావు, డిడిఎస్, కేవికే సీనియర్ సైంటిస్ట్ వరప్రసాద్, శైలజ, నేటాఫిన్ సౌత్ ఇండియా హెడ్ సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారి వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారి సవిత, ఆయిల్ ఫామ్ ఆఫీసర్ రాజేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, గ్రామ మైనార్టీ చైర్మన్ జహీరుద్దీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితం మీద విరక్తితో వ్యక్తి ఆత్మహత్య...



**ఇల్లంతకుంట జులై 03 (మన వార్త ప్రతినిధి):** జీవితం మీద విరక్తితో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో బుధవారం రోజున రాత్రి సమయంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం గాలిపెల్లి గ్రామానికి చెందిన దండు శ్రీనివాస్ (40) అనే వ్యక్తి గతంలో పెళ్లి అయి విడాకులు అయ్యాయి, గత 13 సంవత్సరాల నుండి శ్రీనివాస్ కు రెండు కళ్ళు సరిగా కనిపించకపోవడం వలన ఒంటరితనంతో ఏ పని చేయకుండా తన అక్క రాజవ్వ దగ్గర వుంటూ జీవితం గడుపుతున్నాడు. రెండు రోజుల క్రితం తన సొంత గ్రామమైన గాలిపెల్లిలో ఉంటున్న తన అన్న దండు ఎల్లయ్య ఇంటి వద్దకు వచ్చి బుధవారం రోజున రాత్రి అందరు నిద్రించిన తర్వాత జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి సోదరుడు దండు ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# బబ్బూరి రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ




**-బబ్బురి రాందాన్ గౌడ్ సేవలు అభినందనీయం ఎస్ ఐ దామోదర్...**

**గజ్వేల్ జులై 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్ ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ బబ్బూరి రాందాస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేయడం వారి సేవలు అభినందనీయం అని ప్రభుత్వ పాఠశాలకు దాతలు అండగా ఉండాలని కోరుకుంటూ, చక్కని విద్యను అందిస్తున్న చేబర్తి ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు అనంతరం బబ్బూరి రాందాస్ గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని దాదాపు పది సంవత్సరాలుగా చేబర్తి ప్రాథమిక పాఠశాల లో ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేయడం జరుగుతుందని, విద్యార్థిని విద్యార్థులు చక్కగా విద్యని అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు నయీం షరీఫ్, మల్లేశం, ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, నర్సింలు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**శంకరపట్నం: జూలై 03 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన నమూన ఇందిరమ్మ ఇంటిని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. పదేళ్లలో ఇళ్లు ఇవ్వలేని వారు కూడా ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇళ్ల మంజూరు ఎలాంటి వివక్షత చూపించడం లేదని, రాజకీయాలకు అతీతంగా ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 500 మందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు పొందిన ఓ గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడిని ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి ఆశయాల సాధన కోసం ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ , ఎమ్మార్వో సురేఖ, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు ఆలయ కమిటీ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో నూతనంగా నిర్మించబోయే ముఖద్వారానికి భూమి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేశారు. ఈ ముఖద్వార నిర్మాణ దాతలు తాండ్ర నిర్మల, శంకర్ బాబు లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**గజ్వేల్ జూలై 03( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించిన దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ మహేష్, ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వెంకట్ లక్ష్మి, మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పరామర్శలు..



**ఇల్లంతకుంట జులై 03 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల గాయపడిన, మృతి చెందిన కుటుంబాలను గురువారం రోజున మాజీ జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బి. ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డితో కలిసి పరామర్శించారు. తిప్పపూర్ గ్రామానికి చెందిన బోయిని రమేష్ ను, దాచారం గ్రామానికి చెందిన కమలాకర్ రావు ను పరామర్శించారు. ముస్కానిపేట గ్రామానికి సింగిరెడ్డి సంజీవరెడ్డి రోడ్డు ప్రమాదంలోమృతి చెందగా వారి కుటుంబ సభ్యులను దాచారం గ్రామానికి చెందిన బర్ల లక్ష్మినర్సవ్వ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి, సంజీవరెడ్డి, రవేష్, అనిల్ కుమార్, అవారు బాబు, నాగరాజు, బాలయ్య, రాజు, రమేష్, దుర్గయ్య, రమేష్, ప్రమోద్, ముత్యం, మల్లయ్య, రాంచంద్రం, లింగం, భాను, హరీష్, లింగంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో నిరసన కార్యక్రమం




**గజ్వేల్ జూలై 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

జి భాస్కర్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ మహబుబ్ నగర్ జిల్లా మహబూబ్నగర్ గారు విధి నిర్వహణలో ఉండగా అదే మార్కెట్ కమిటీ పి. విజయ్ కుమార్ వైస్ చైర్మన్ గారు ప్రత్యక్ష దాడి కి పాల్పడినారు ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తూ ఖండిస్తున్నాము , ఎంప్లాయిస్ కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ నర్సింహా రెడ్డి గారు మరియు కార్యదర్శి శ్రీ ఫసియొద్దీన్ (ముకురం ) ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ గజ్వేల్ నందు పూర్తి ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియజేయడం జరిగింది. మరియు సదరు వైస్ ఛైర్మన్ చట్టం ఉల్లంఘన మరియు వారి పదవి భాధ్యతలను విస్మరించారని భావించి వారిని పదవి నుండి తొలగిచాలని మార్కెటింగ్ శాఖ మాత్యులు /ఉన్నత అధికారులను కోరుచున్నాము అని అన్నారు ఈ నిరసనలో మార్కెట్ కమిటీ ప్రథమ శ్రేణి కార్యదర్శి మరియు సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ కమిటి, గజ్వేల్ ఉన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసిన గజ్వేల్ బీజేపీ నాయకులు



**గజ్వేల్ జూలై 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను వారి నివాసంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన గజ్వేల్ బీజేపీ నాయకులు ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో బీజేపీ జండా ఎగరేసేందుకు కార్యకర్తలు కష్టపడి పని చెయ్యాలని సూచించడం జరిగిందని తెలిపిన గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్ ఈ కార్యక్రమంలో నాగు ముదిరాజ్, పంజాల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# చందంపేట కార్యదర్శి పద్మపై చేసిన ఫిర్యాదులో వాస్తవం లేదు....




**-చందంపేట మాజీ ఎంపీటీసీ ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులు శివకుమార్ ...**

**-చిన్న శంకరంపేట...**

**జులై 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మపై కావాలని కొందరు ఫిర్యాదు చేశారు తప్పితే వారు చెప్పిన దాంట్లో నిజం లేదని, పంచాయతీ కార్యదర్శి పద్మ అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని చందంపేట మాజీ ఎంపీటీసీ శివ కుమార్ తో పాటు గ్రామస్తులు ఎంపీడీవో దామోదర్ కు వినతిపత్రం అందజేశారు, గురువారం చిన్న శంకరంపేట మండల ఎంపీడీవో కార్యాలయానికి గ్రామస్తులతో కలిసి వచ్చిన మాజీ ఎంపీటీసీ శివకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉండకుండా గ్రామ సభలకు హాజరు కాకుండానే గ్రామ కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదంటూ ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని, గ్రామ కార్యదర్శి గ్రామసభలు నిర్వహిస్తూ గ్రామ సమస్యలు పరిష్కరిస్తూ గ్రామస్తులతో అమాయకమై పనిచేస్తున్నారని ఆయన వివరించారు 18 నెలలుగా పంచాయతీ పాలకవర్గం లేకపోయినా గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పనులు చేస్తున్నారని ఆయన తెలిపారు, గ్రామ కార్యదర్శి పై లేనిపోని అపోహలు సృష్టిస్తూ ఆమె ప్రతిష్టను దెబ్బతీయడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు,

# ఈనెల 9న జరిగే సమ్మెను విజయవంతం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 3( మన వార్తా ప్రతినిధి )**

ఈనెల 9వ తేదీన జరగనున్న దేశవ్యాపిత ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పోరేట్ హెడ్ ఆఫీస్ ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ ల ను జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఏఐటియుసీ నుండి యర్రగాని కృష్ణయ్య, కె డబ్ల్యూ కిష్టాఫర్, ఐ ఎన్ టి యు సి నుండి పితాంబరం, ఆల్బర్ట్ సిఐటియు నుండి భూక్య రమేష్, టి యు సి ఐ నుండి పి సతీష్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అత్యంత దుర్మార్గంగా రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించేస్తుందని విమర్శించారు. పోరాడే హక్కును, సమ్మె చేసే హక్కును, వేతనాల కోసం బేరసారాలడే హక్కులను లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు పెట్టబడుదారులకు దోచిపెట్టడానికి, సింగరేణి బొగ్గు బావులను బడా పెట్టుబడుదారులకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. పనిగంటలను పెంచి శ్రమదోపిడికి పాల్పడే ప్రయత్నాలు ను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి, ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవడానికి ఈ నెల 9వ తేదీన జరగనున్న సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్ రాము, టి నాగయ్య ఎం చంద్రశేఖర్ ఐఎన్టీయూసీ నాయకులు సైమన్, శ్రీను మరియు టీజీబిజికేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గర్భవతులకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ యోషిత



**వాజేడు జులై 3 మనవార్త** గురువారం రోజున పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ టీం డాక్టర్ యోషిత గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. డాక్టర్ యోషిత గర్భవతులతో మాట్లాడుతూ శిశువును జన్మనిస్తూ ఏ తల్లి అయిన,జన్మించిన ఏ శిశువు అయిన మరణించకూడదు అని ప్రతి గర్భవతి పౌష్టికాహారం తీసుకోవాలని,సుఖ ప్రసవం కోసం తేలికపాటి వ్యాయామం చేయాలని,ప్రతి గర్భవతి గర్భం దాల్చిన నుండి 280 రోజులు పూర్తయ్యే వరకు బిడ్డ తల్లి గర్భంలోనే ఉన్నప్పుడు తల్లి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రసవం కావాలని తద్వారా జన్మించిన శిశువు ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు. 280 రోజులకు ముందే జన్మించిన శిశువు అపరిపక్వతతో, అనారోగ్యంతో జన్మించే అవకాశాలుంటాయని తెలియజేశారు. రక్తహీనత తక్కువ ఉన్న గర్భవతులను గుర్తించి 9 నెలలు వచ్చేసరికి ప్రతి గర్భవతి కి 11 గ్రాముల దాటి రక్తం ఉండాలని తెలియజేశారు. రక్తహీనతతో ఉన్న గర్భవతులకు ఐరన్ శుక్రోజ్ ఇంజక్షన్లు ప్రతి రెండు రోజులకు ఒక సారి వేయించుకోవాలని తెలియజేశారు. గర్భవతులను పరీక్షించుటలో నర్సింగ్ ఆఫీసర్ రమా,ఏఎన్ఎం అనూష,ఆశకార్యకర్తలు శకుంతల సుమలత పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..




**–లిడాక్టర్ చందు...**

**జమ్మికుంట,జులై 03( మన వార్త ప్రతినిధి ):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగ్రపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 21 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ చందు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా వివరించారు. చేతుల పరిశుభ్రత గురించి మరియు హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి చెప్పారు. బయటదొరికే తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్తాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. అలాగే వసతి గృహంలోని వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని

# చోరీ కి గురైన వాహనాను తిరిగి అప్పగించిన పోలీసులు



**హనుమకొండ జులై 03(మనవార్త ప్రతినిధి ):** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగిలించబడిన 10 ద్విచక్రవాహనాలను సంబంధిత బాధితులకు అప్పగించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు. హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన 2024 డిసెంబర్ నెల నుంచి ఇప్పటివరకు దొంగిలించి నడుపుతున్న 10 మోటార్ సైకిళ్లను రికవరీ చేసి, వాటి అసలు యజమానులకు బాధితులకు అప్పగిచారు. అందులో భాగంగా గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు మహబూబాబాద్ కి చెందిన ద్విచక్రవాహనాన్ని అట్టి వాహన యజమానికి అందించారు. వాహనాల తో పాటు దొరికిన నేరస్తులను సంబంధిత పోలీస్ వారికి అప్పగించారు. హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ ఎసిపి సత్యనారాయణ, హనుమకొండ ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ లో ఉచిత ఆరోగ్య శిబిరం




**హసన్ పర్తి జూన్ 03(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం 65 వ డివిజన్ ఎల్లాపూర్ లో జన వికాస సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఆరోగ్య శిబిరానికి హనుమకొండ నుండి లక్ష్మీ నరసింహ హాస్పటల్ నుండి డాక్టర్ తేజ శ్విని వారి బృందంతో హాజరై గ్రామస్తులకు పరీక్షలు నిర్వహిస్తూ మందులు ఇవ్వడం జరిగింది అనంతరం డాక్టర్ తేజశ్విని మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని,వాతావరణ మార్పుల వలన జ్వరం,జలుబు, దగ్గు, ఊరేచనాలు,కాళ్లు గుంజడం,తలనొప్పి,ఇలాంటి వైరల్ ఫీవర్ రావచ్చు, కనుక ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అవసరమైతే నీటిని కాచి వడగట్టిన తర్వాతనే త్రాగాలని ఎక్కువ రోగాలు కలుషిత నీటి వలనే వస్తాయని గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ ఈ శిబిరంలో దాదాపు 180 మందికి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ అలువాల శోభ,పుల్ల పద్మ, గుర్రం మహేశ్వరి,గ్రామంలోని ఆశ వర్కర్లు ఎర్ర శోభ,మమత, చర్చి ఫాదర్ రాజశేఖర్,సంపూర్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయండి..



**–దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు...**

**జమ్మికుంట, జులై 03( మన వార్త ప్రతినిధి)** 4వ తేదిన సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,ఏఐసీసీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, అన్ని శాఖల మంత్రివర్యులు హాజరుకానున్నారు. కావున 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు రావాలని పిలుపునిచ్చారు. జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనంకు రావాలని కాంగ్రెస్ పార్టీ చరిత్రలో గ్రామ శాఖ అధ్యక్షులు కలవడం సువర్ణ అవకాశం అన్నారు. కేంద్రంలో మరియు మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఇప్పటినుండే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం అధికారంలోకి తేవడానికి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు గోడిషాల పరమేష్, చిరంజీవి, గోపాల్ రెడ్డి ,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ ఐ దామోదర్



**గజ్వేల్ జూలై 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ దామోదర్ అన్నారు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసిన మర్కుక్ ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ ప్రజలు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని, ఇటీవల పశువుల దొంగతనాలు ఎక్కువయ్యాయని రైతులు జాగ్రత్తగా ఉండాలని, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు, అలాగే తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలని చెడు వ్యసనాల బారిన పడకుండా చూసుకోవాలని, సూచించారు,యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ



**జమ్మికుంట, జులై 03( మన వార్త ప్రతినిధి):** అనాధలకు అభాగ్యులకు పేద పిల్లలకు సేవ చేయాలని సంకల్పంతో పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ సంస్థ ఏర్పాటు చేసి చేయూతనందిస్తున్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా మేమున్నామని అభయహస్తం అందిస్తున్నారు పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు. గతంలో పాఠశాలలో ఇదే తరహాలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగిందని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన చిన్నారులకు చేయూతనందిస్తున్న పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులు దెబ్బట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్ ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్ ,విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, బండారి శ్రీనివాస్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 3 :** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల పరిధికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని,కాంగ్రెస్ పాలనలో ప్రజలు కొండంత ధైర్యంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్,టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య,రైతు కమిటీ అధ్యక్షుడు రాములు, కాంగ్రెస్ కార్యకర్తలు రామరాజు,శ్రీను,మద్దిలేటి,రమేష్,రవి,తిరుపతయ్య,భాష,శేఖర్,శ్రీను,నాగన్న,కురుమూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావుని పరామర్శించిన చేగుంట మండల బిజెపి నాయకులు



**చేగుంట జులై 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల బిజెపి నాయకులు మాజీ ఎంపీపీ కర్ణ పాండు, చేగుంట టౌన్ ప్రెసిడెంట్ బిజెపి నాయకులు సాయి ప్రసాద్, చేగుంట మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు ను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆయనకు వారం రోజులక్రితం కుడి కాలుకు శస్త్ర చికిత్స చేయడం జరిగింది. యశోద ఆసుపత్రిలో. ఉన్న రఘునందన్ రావు త్వరగా కోలుకోనీ ప్రజలకు మరిన్ని సేవలందించాలని, ప్రజలకు ఆయన సేవలు ఎంతో అవసరమని, వారు దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# జవహార్ బాల్ మంచ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా రుగ్వేద్ రెడ్డి



**హనుమకొండ జులై 03(మనవార్త ప్రతినిధి)**:జవహార్ బాల్ మంచ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా రుగ్వేద్ రెడ్డిని నియమిస్తూ బాల్ మంచ్ రాష్ట్ర విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ ఛైర్మన్ డాక్టర్ జి.వి.హరి జీ తెలంగాణ జాతీయ సమన్వయకర్త ఇంచార్జ్ డాక్టర్ శామ్యూల్ జార్జ్ ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. జె. రుగ్వేద్ రెడ్డి నియామకంపై పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# నిజాంపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులు



**నిజాంపేట జూలై 3 (మన వార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల కేంద్రంలో గురువారం పారిశుద్ధ పనులు కొనసాగుతున్నాయని గ్రామ కార్యదర్శి నర్సింలు అన్నారు. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు చేపట్టామని గ్రామంలో గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్లలో నీటి తొట్టిలను శుభ్రం చేసుకోవాలని తొట్టిలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే రోగాలు దరి చేరవన్నారు.